# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే | 2


సంపుటి : 01 | సంచిక : 123 | వరంగల్ | శుక్రవారం, 23 జనవరి 2026 | పేజీలు : 02






# మహాజాతరకు హెలికాప్టర్ సేవలు

**పాలకుర్తి వాణి, ములుగు :** మేడారం జాతరకు వచ్చే భక్తులకు గుడ్ న్యూస్.. నేటి నుంచి హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మేడారం సమీపంలోని పడిగాపూర్ వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జాతర విహంగ వీక్షణకు 6-7 నిమిషాల జాయ్ రైడ్ కు ఒక్కొక్కరి నుంచి రూ.4,800 ఛార్జ్ వసూలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హనుమకొండ నుంచి మేడారానికి రానుపోను రూ.35,999 ఛార్జ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 31 వరకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5.20 గం. మధ్య ఈ సేవలు అందుబాటులో ఉండనున్నాయి.

## నేడు జనగామ జిల్లాలో
# మంత్రి సీతక్క పర్యటన



**పాలకుర్తి వాణి, జనగామ :** ఉదయం

10:00 గంటలకు పాలకుర్తిలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మండల సమాక్యకు శ్రీసోమేశ్వర లక్ష్మి నర్సింహా ఫంక్షన్ హాల్ అప్పగింత & డైనింగ్ హాల్ ప్రారంభోత్సవం

11:15 గంటలకు జనగామ బైపాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఫౌంటెన్ మరియు శిల్పాల ఆవిష్కరణ.

11:25 గంటలకు జనగాం మునిసిపాలిటీలోని బస్టాండ్ చౌరస్తా జంక్షన్ వద్ద గల శిల్పాల ఆవిష్కరణ.

11:35 గంటలకు జనగాం పట్టణం లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన (సిసి రోడ్లు, డ్రైనేజీలు మరియు పార్కులు).

11:45 జనగాం మునిసిపాలిటీలోని R&B చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ.

11:55 గంటలకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు పూర్తి అయిన ఆర్ అండ్ బి బంగ్లా ప్రారంభోత్సవం.

12:05 గంటలకు వెజ్ & నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవం.

12:15 గంటలకు జనగాం మునిసిపాలిటీలోని బతుకమ్మ కుంటలోని వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం.

మధ్యాహ్నం 1:05 గంటలకు బచ్చన్నపేటలోని కేజీబీవీ ప్రారంభోత్సవం, తరిగొప్పుల పీహెచ్సీ సబ్ సెంటర్ కి శంకుస్థాపన.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# గిరిజన విద్యుత్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** 2026 గిరిజన విద్యుత్ ఉద్యోగుల డైరీనీ జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, మాజీ ఎంపీ డా. అజ్మీరా సీతారాం నాయక్ లు ఆవిష్కరించారు. గురువారం హనుమకొండలోని అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ ఉద్యోగులు తమ హక్కుల పట్ల పోరాటన పోరాటం చేయాల్సిన అవసరం ఉందని.. ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజి ఎన్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీలు జాటోత్ హర్జీ నాయక్, అజ్మీరా శ్రీరామ్ నాయక్, సీజిఎం సదర్ లాల్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ నాయక్, జనరల్ సెక్రెటరీ రాంజీ నాయక్, గౌరవ అధ్యక్షులు వాలు నాయక్, ఏడి సుబ్రహ్మణ్యం గిరిజన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు చొరవ

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** జాతీయ రహదారి 930 పి సర్వీస్ రోడ్డులో మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద రహదారి మధ్యలో ఉన్న డా బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్, కాంగ్రెస్ వివిధ పార్టీలకు చెందిన మండల దళిత నాయకులు అన్నారు. గురువారం నేషనల్ హైవే రోడ్ డిఈఈ శ్రీధర్ రావుని దళిత నాయకులు, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ, యంఆర్పిఎస్ నాయకులు ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులతో కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత జాతిపిత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సర్వీసు రోడ్డు నుంచి తొలగించినప్పటికీ పెద్దవంగర గ్రామంలోకి వెళ్లే దారి మధ్యలో పునర్నిర్మించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు చిలుక సంజీవ, ఉపసర్పంచ్ అనపురం వినోద్, రాంపాక రాములమ్మ నారాయణ, చిలుక సంపత్, చిలుక బిక్షపతి, గద్దలు వెంకన్న, ధర్మారపు యాకయ్య, చిలుక సిద్ధు, జలగం శ్రీనివాస్, సుంకరి అంజయ్య, రాంపాక కిరణ్, జలగం వెంకన్న, చిలుక వీరన్న, దండే చంద్రమౌళి, నిమ్మల నివాస్, ఈదురు యాకయ్య తదితరులు ఉన్నారు.

హనుమకొండ అడిషనల్ కలెక్టర్

## ఇంట్లో ముగిసిన సోదాలు

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిశాయి. ఉదయం నుంచి హైదరాబాద్, నల్గొండ, మిర్యాలగూడలో తనిఖీలు చేశారు. రూ.100 కోట్ల వరకు అక్రమాస్తులను ఏసీబీ గుర్తించింది. ఏసీబీ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. అధునాతనమైన రెండు విల్లాలు, పది ప్లాట్స్, 14 ఎకరాల వ్యవసాయ భూమి, రూ.50 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్, మరికొన్ని బినామీ ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది.

# మున్సిపల్ ఎన్నికల గెలుపు పై ప్రణాళికలు

## ■ డీసీసీ అధ్యక్షురాలు ధనవంతి ధన్వంతి



**పాలకుర్తి వాణి,జనగామ :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్, పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనగామ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణ, బలమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పై చర్చించారు. జనగామ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల బలోపేతం, బూత్ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు వ్యూహాత్మక ప్రణాళిక వంటి ముఖ్య అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జనగామ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని, కార్యకర్తల సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లే స్పష్టమైన ప్రణాళిక అమలు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.



# సర్పంచులకు అవగాహన సదస్సు


**పాలకుర్తి వాణి, జనగామ :** నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ల ట్రయినింగ్ లో పాలకుర్తి మండలంకు చెందిన అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి అధికారులు వారికి గ్రామ పాలనలో సర్పంచుల పాత్ర ఇతరత్రా అంశాలపై అవగాహన కల్పించారు. బానోతు మహేందర్ నాయక్, కమ్మగాని విజయ నాగన్న గౌడ్, లోని శ్రీనివాస్, కారుపోతుల శ్రీనువాసు గౌడ్, గడ్డం కిరణ్ గడ్డం కిరణ్ తదితరులు ఉన్నారు.

# మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి వాణి, పాలకుర్తి : జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఇందిరా మహిళ శక్తి SLN ఫంక్షన్ హాల్ నేడు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్యం, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభం కానున్న సందర్భంగా, స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న తుది ఏర్పాట్లు వేదిక సౌకర్యాలు, ప్రజలకు కల్పించనున్న సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను అధికారులతో సమీక్షించారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇందిరా మహిళ శక్తి భవనం మహిళా సాధికారతకు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు కేంద్రంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, మహిళా సంఘాలకు ఈ భవనం పూర్తిగా ఉపయోగపడే విధంగా నిర్వహణ ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉన్నారు. ఈ పరిశీలనలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# శంకరమంచి శ్యాంప్రసాద్‌కు సన్మానం



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** హైదరాబాదులోని భారతీయ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) భారతీయ విద్యా భవన్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన సాహితీవేత్త డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ ను ఆ విద్యాలయ ప్రిన్సిపల్ చేబ్రోలు ఉమ, ఆ విద్యా సంస్థల విద్యావిషయక సలహాదారు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత మదన్ రావులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యా భవన్ అధ్యాపక వర్గం పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341